విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, గురువారం 30, జనవరి 2025

వృద్ధురాలి మృతికి కారణమైన వాహన డ్రైవరును అరెస్టు చేయాలి

విశాలాంధ్ర-ఉరవకొండ : మండలంలోని చిన్న మూస్టురు గ్రామం వద్ద మంగళవారం ఐచర్ వాహనం ఢీకొనడంతో గ్రామానికి చెందిన సుభద్రమ్మ అనే వృద్ధురాలు మృతి చెందింది. నిర్లక్ష్యంగా వాహనాన్ని నడిపిన లారీ డ్రైవర్‌ని అరెస్టు చేసి మృతురాలు సుభద్రమ్మ కుటుంబానికి న్యాయం చేయాలని కోరుతూ బుధవారం మృతురాలు బంధువులు ఉరవకొండ పోలీస్ స్టేషన్ ముందు ఆందోళన నిర్వహించి పోలీసులతో వాగ్వాదానికి దిగారు. ఈ సందర్భంగా సిఐ మహానంది మాట్లాడుతూ లారీ డ్రైవరును అరెస్టు చేస్తామని మృతురాలికి కూడా న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇవ్వడంతో ఆందోళన విరమించారు.

మొక్కలతోనే పర్యావరణ రక్ష

మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ

విశాలాంధ్ర-తాడిపత్రి: ప్రతి ఒక్కరూ మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకు పాటుపడాలని మున్సిపల్ కమిషనర్ సబ్బి శివరామకృష్ణ ప్రజలకు పిలుపునిచ్చారు. బుధవారం పట్టణంలోని యల్లనూరు రోడ్డు బైపాస్ వద్ద ఉన్న ఎస్టిపి-టూ లో మున్సిపాలిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ కమిషనర్ మొక్కలు నాటి నీరు పోశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మున్సిపల్ చైర్మన్ జెసి ప్రభాకర్ రెడ్డి ఆదేశాల మేరకు పట్టణంలో కాలుష్య నియంత్రణ, పర్యావరణ పరిరక్షణకు మున్సిపల్ భూగర్భ డ్రైనేజీ ఎస్టిపి-వన్, టు, వాటర్ ట్యాంకులు, మున్సిపల్ స్థలాల ప్రాంగణాలలో దాదాపు 2వేల మొక్కలు నాటుతున్నామన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిలర్లు, మునిసిపల్, సచివాలయ ఇంజనీరింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

సర్పంచ్ సాకేతిరుపాలుకు ఘన సన్మానం

విశాలాంధ్ర-రాప్తాడు: రాప్తాడు గ్రామ పంచాయతీ సర్పంచ్ సాకే తిరుపాలు ఉత్తమ అవార్డుకు ఎంపికై గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఢిల్లీలో ప్రధాని మోడీ చేతులమీదుగా అవార్డు అందుకున్న సందర్భంగా బుధవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయంలో బుధవారం ఘన సన్మానం చేశారు. టీడీపీ మండల ఇంచార్జి ధర్మవరపు మురళీ ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ ఎమ్మెల్యే పరిటాల సునీత నేతృత్వంలో మండలంలోని అన్ని పంచాయతీలను సమగ్ర ప్రణాళికలతో అభివృద్ధి చేసేందుకు శ్రీకారం చుట్టామన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ బి.విజయలక్ష్మి, మండల కన్వీనర్ పంపు కొండప్ప, ప్రధాన కార్యదర్శి దగ్గుబాటి శీనా, ఈఓఆర్డీ ఆనంద్‌ప్రసాద్, పీఆర్ జెఈ కిషోర్, పంచాయతీ కార్యదర్శి ప్రేమ్ కుమార్, మండల ఉపాధ్యక్షుడు జూటూరు రామకృష్ణ పాల్గొన్నారు.

సహకార సంఘాన్ని రద్దు చేయొద్దు

విశాలాంధ్ర-డి.హీరేహాళ్ : మండలంలోని ఓబులాపురం గ్రామంలో సహకార సంఘాన్ని రద్దు కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే కాల్వ శ్రీనివాసులుకి ఓబులాపురం టీడీపీ నాయకులు కోరారు. ప్రాథమిక సంఘంలో లావాదేవీ లేనందున మూసివేయాలని పై అధికారులు నోటీసులు ఇచ్చారని తెలిపారు. వెంటనే కాలువ డిపిఓతో చర్చించి సంఘం రద్దు చేయకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ సీనియర్ నాయకులు శ్రీ రామకృష్ణ, మాజీ సర్పంచ్ సత్యప్పగారి వెంకటేశులు, టీడీపీ గ్రామ ఉపాధ్యక్షులు కందారు దురుగప్ప, డీలరు బించె బసప్ప, మలికేతి తాయప్ప, పాల్గొన్నారు.

వీరారెడ్డిపల్లిలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర-యాడికి: మండల పరిధిలోని వీరారెడ్డి పల్లెలో మండల వ్యవసాయ అధికారి మహబూబ్ బాషా, రిలయన్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పొలం పిలుస్తోంది కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మహబూబ్ బాషా రైతులతో మాట్లాడుతూ ప్రస్తుతం సాగు చేస్తున్న మొక్కజొన్న పంటలో కత్తెర పురుగు నివారణ కొరకు తొలిదశలో పురుగు నివారణకు క్లోరిఫైరిఫాస్ 20 శాతం ఇ.సి.2.5 మి.లీ/ లీటరు నీటికి కలిపి మొవ్వ సుడులు బాగా తడిసేలా పిచికారీ చేయాలని సూచించారు. కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ అధికారి లలిత,రిలయన్స్ అధికార ప్రతినిధి గిరిబాబు, గ్రామ రైతులు పాల్గొన్నారు.

మాట నిలుపుకున్న ముఖ్యమంత్రి

నేమకల్లు ఆలయాలనికి రూ.3.7 కోట్లు మంజూరు

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: నేమకల్లు ఆంజనేయస్వామి సాక్షిగా ప్రజల సమక్షంలో ముఖ్యమంత్రి చంద్రబాబు ఇచ్చిన హామీల్లో ఒక్కోటి నెరవేర్చుతున్నారని ప్రభుత్వ విప్, కాలవ శ్రీనివాసులు బుధవారం ప్రకటనలో తెలిపారు. పింఛన్ల పంపిణీ సందర్భంగా నేమకల్లు గ్రామానికి వచ్చినప్పుడు ఆంజనేయస్వామి ఆలయ అభివృద్ధికి ఇచ్చిన హామీ మేరకు రూ.3.7కోట్లు మంజూరు చేస్తూ పాలనా అనుమతులు జారీ చేయటం పట్ల చంద్రబాబుకు కృతజ్ఞతలు తెలియచేశారు. అర్హులందరికీ పింఛన్లు ఇదివరకే మంజూరు చేసినట్లు తెలిపారు. రూ.3కోట్లతో గ్రామంలో సిసి రహదారులు, మురికాల్వలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

టీడీపీలో చేరిన వైసిపి నాయకులు

విశాలాంధ్ర-ఉరవకొండ: ఉరవకొండకు చెందిన వైసిపి మైనార్టీ నాయకులు బుధవారం మంత్రి పయ్యావుల కేశవ్ సోదరుడు పయ్యావుల శ్రీనివాసులు ఆధ్వర్యంలో బుధవారం టీడీపీ లో చేరారు. మైనార్టీల అభివృద్ధికి మంత్రి కేశవ్ చేస్తున్న కృషికి ఆకర్షితులై టీడీపీలో చేరినట్లు మైనారిటీ నాయకులు. హెూతూరు బోరుగుల భాష, హెూతూరు సద్దాం, జి.ఎం.ఎస్.షాకిర్, బొజ్జిల్లి కుమా రుదు యూసుఫ్ (అరటికాయ మండి) పామిడి సలీం (మండల కో ఆప్షన్ సభ్యుడు), పామిడి తయ్యుబ్, పామిడి నిజాం, ముల్లా యునూస్, పామిడి నూర్, మద్దికెర అన్వర్‌బాషా తెలిపారు. కార్యక్రమంలో నాయకులు ఖలందర్, జెండా రహంతుల్లా, మెకానిక్ రెహమాన్, కళ్యాణదుర్గం ఆశీమ్, వార్డు సభ్యుడు పాటిల్ నిరంజన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

గడ్డి వాము దగ్ధం...

విశాలాంధ్ర-రాయదుర్గం టౌన్ : రాయదుర్గం బీటీపీ రోడ్, బీటీపీ లేఅవుట్ సమీపంలోని చర్చి పక్కన గుర్తుతెలియని వ్యక్తులు నిప్పంటించడంతో గడ్డివాము దగ్ధమైంది. అబ్దుల్ రహూఫ్ పశువుల కోసం మొక్కజొన్న గడ్డిని చర్చి పక్కన ఉన్న లేఔట్‌లో గడ్డివాము వేసినట్లు తెలిపారు. గుర్తుతెలియని వ్యక్తులు నిప్పు అంటించడంతో పూర్తిగా కాలిపోయి రూ.30 వేల వరకు నష్టం వాటిల్లిందని, ప్రభుత్వం నష్టపరిహారం అందించి ఆదుకోవాలని కోరారు.

రైతులకు అన్యాయం చేసిన శ్రీ కళా ఫర్టిలైజర్స్ యాజమాన్యంపై చర్యలు తీసుకోవాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: ఆర్గానిక్ మందులు వాడితే పంట మంచి దిగుబడి వస్తుందని ఉరవకొండ పట్టణానికి చెందిన శ్రీకళా ఫర్టిలైజర్స్ నిర్వాహకులు హామీ ఇవ్వడంతో తాము మిర్చి పంట సాగు చేసి తీవ్రంగా మోసపోయామని దర్గా వన్నూరు గ్రామానికి చెందిన రైతు ఎల్లప్ప, వ్యాసాపురం గ్రామానికి చెందిన రైతు మహారాజ్ తమ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఉరవకొండలో రైతులు విలేకరులతో మాట్లాడుతూ ఆర్గానిక్ మందులు వాడితే మిర్చి పంట మంచి దిగుబడి వస్తుందని చెప్పడంతో తాము జూలై చివరి వారంలో 8 ఎకరాల్లో మిర్చి పంట సాగు చేశామని ఎకరాకు లక్ష రూపాయలు పెట్టుబడి పెట్టామని అయితే పంట చేతికి వచ్చే సమయం అవుతున్నప్పటికీ మిర్చి దిగబడి రాకపోవడంతో తాము మోసపోయినట్లు తెలుసుకునామని పేర్కొన్నారు. ఇదే విషయాన్ని శ్రీ కళా ఫర్టిలైజర్స్ నిర్వాహకులను ప్రశ్నిస్తే పొంతన లేని సమాధానాలు చెప్తున్నారని వాపోయారు. తమకు అన్యాయం చేసిన శ్రీకాళ ఫర్టిలైజర్స్ నిర్వాహకులపై చర్యలు తీసుకొని తమకు న్యాయం చేయాలని వారు తెలిపారు.

చెరువు కట్టపై ... చితకొట్టుడు...!

- జిల్లాలో నకిలీ హిజ్రాలు హల్చల్
- భయాందోళన చెందుతున్న వాహనదారులు, ప్రజలు

విశాలాంధ్ర-అనంతపురం క్రైం : జిల్లాలో నకిలీ హిజ్రాలు రోజు రోజుకూ పెరిగిపోతున్నారు. బుధవారం బుక్కరాయ సముద్రం మండల పరిధిలోని చెరువు కట్ట వద్ద హిజ్రాలు ఆటో డ్రైవర్‌పై విచక్షణ రహితంగా దాడికి తెగబడ్డారు. నగరవాసుల్లో భయాందోళనలు కలిగించేలా ప్రవర్తిస్తున్నారు. పెరిగిపోతున్న నకిలీ హిజ్రాలను నియంత్రించడంలో అధికారులు నిఘా వ్యవస్థ నిద్రపోతున్నదని ప్రజలు మండిపడుతున్నారు. రాత్రీ సమయాల్లో అనంతపురం బస్‌స్టాండ్ వైటు వెళ్ళాలంటేనే నగర వాసులు భయపడిపోతున్నారు. స్పీడ్ బ్రేకర్స్ దగ్గర దాడులకు పాల్పడుతూ.. వాహనదారులను బెదురిస్తు, బలవంతంగా డబ్బులు వసూళ్ల చేస్తున్నారు. పెళ్ళిలకు, ఫంక్షన్లకు భారీ మొత్తంలో డబ్బులు కావాలని డిమైండ్ చేస్తున్న పోలీసులు పట్టించుకోవడం లేదు. గతంలో అనంతపురం్ల ఎస్పీగా పని చేసిన అనుభూరాజన్ నిజమైన హిజ్రాలకు ఐడి కార్డ్ ఇచ్చిన గుర్తింపు ఇచ్చిన తరువాత కూడా దాడులు జరుగుతున్నాయి. ప్రజల వద్ద ఎంత డబ్బు కనిపిస్తే అంత డబ్బు తీసుకుంటున్నారు. వాహనదారులు కూడా హిజ్రాల పట్ల ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. హిజ్రాలపై చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

పిల్లలకు బర్త్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు తప్పనిసరి..

విశాలాంధ్ర-నార్పల: అంగన్వాడీలలో చేరే పిల్లలకు తప్పనిసరిగా బర్త్ సర్టిఫికెట్, ఆధార్ తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఐసిడిఎస్ నార్పల ప్రాజెక్టు సిడిపిఓ ఎం.భారతి సిబ్బందిని ఆదేశించారు. మండలంలోని బొందలవాడలో సెక్టర్ మీటింగ్ సమావేశంలో సిడిపిఓ మాట్లాడుతూ 0-5 వయస్సులోపు పిల్లలకు బరువు ఎత్తు తప్పనిసరిగా తీయాలన్నారు. వారి ఆరోగ్య పరీక్షలు నిర్వహించి జాబితా తయారు చేయాలన్నారు. పిల్లలకు ఆధార్ కార్డు ఉండి తీరాలని సర్టిఫికెట్ చేయించుకునేలా వారి తల్లిదండ్రులకు అవగహన కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ ఎం.భారతి, సూపర్వైజర్ మాధుమాలిని, ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ లావణ్య, అంగన్ వాడి కార్యకర్తలు పాల్గోన్నారు.

రోడ్డు ప్రమాదంలో సనప వాసి మృతి

విశాలాంధ్ర-ఆత్మకూరు : మండలంలోని సనప గ్రామానికి చెందిన ఉప్పర పోతలయ్య మంగళవారం 11 గంటలకు బైక్‌పై వెళుతుండగా ఆలమూరు గ్రామ సమీపమున రూరల్ పోలీస్‌స్టేషన్ పరిధిలో కుక్కలు అడ్డం రావడంతో తగిలి కిందిపడగా తలకు బలమైన గాయమైంది. స్థానికులు వెంటనే ప్రభుత్వ హాస్పిటల్‌కి తరలించారు. అయితే ప్రమాదం ఎక్కువగా ఉండటంతో అనంతపురంలోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి చికిత్స అందించారు. బుధవారం ఉదయం 4 గంటల మధ్యలో మృత్యువాత పడ్డాడు. అనంతపురం రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టారు.

ఎండాకాలంలో తాగునీటి సమస్య తలెత్తకూడదు

-ఆర్.డబ్ల్యూఎస్ అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం

విశాలాంధ్ర-రాప్తాడు: ఎండాకాలం సమీపిస్తున్న దృష్ట్యా ఏ గ్రామంలో కూడా తాగునీటి సమస్య తలెత్తకుండా చూడాలని ఆర్.డబ్ల్యూ.ఎస్ అధికారులను రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశించారు. అనంతపురంలోని క్యాంప్ కార్యాలయంలో శ్రీ సత్యసాయి జిల్లా ఆర్.డబ్ల్యూ.ఎస్ బుధవారం అధికారులతో సమావేశం నిర్వహించారు. ప్రధానంగా చెన్నేకొత్తపల్లి, రామగిరి, కనగానపల్లి మండలాల్లో తాగునీటి సరఫరాలో ఎక్కడైనా తాగునీటి సమస్య వచ్చే అవకాశం ఉందా అని ఆరా తీయగా ఇప్పటికే సమస్యాత్మక గ్రామాలను గుర్తించామని అధికారులు తెలిపారు. అక్కడ గ్రామస్థుల అవసరం మేరకు ట్యాంకర్ల ద్వారా నీరు సరఫరా చేసే విధంగా చర్యలు తీసుకుంటామన్నారు. బోర్లలో నీరు తగ్గితే వాటిని మరింత లోతుగా తవ్వే విధంగా చూస్తామన్నారు. రైతుల పొలాల నుంచి సరఫరా చేసే మార్గాలను కూడా పరిశీలిస్తున్నామన్నారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రతి రోజు సమస్యాత్మక ప్రాంతాల్లో పరిస్థితి ఏంటన్నది చూడాలన్నారు. గొల్లపల్లి రిజర్వాయర్ నుంచి ఈ మూడు మండలాల పరిధిలో ఇంటింటికీ తాగునీరు అందించే పథకం గురించి ఆరా తీశారు. రూ.340కోట్లతో చేపడుతున్న ఈ ప్రాజెక్టుకు సంబంధించి సమగ్రమైన ప్రణాళిక ఉండాలన్నారు. భవిష్యత్‌లో ఈ ప్రాంతానికి తాగునీటి సమస్య లేకుండా ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలకు ఎక్కడ ఏ ఇబ్బంది ఉన్నా అధికారులు స్పందించాలన్నారు.

విద్యార్థుల ఉత్తీర్ణతకై ఉపాధ్యాయ సంఘం కృషి అమోఘం

విశాలాంధ్ర బ్యూరో అనంతపురం: రాష్ట్రోపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన పదవ తరగతి స్టడీ మెటీరియలు విద్యార్థుల ఉత్తీర్ణత కోసం ఉపాధ్యాయ సంఘం బుధవారం ఎస్ టి యు ఆద్వర్యంలో ఉచితంగా పంపిణీ చేయడం పట్ల చిన్న హెూతూరులో జిల్లా పరిషత్తు ఉన్నత పాఠశాల ప్రధాన ఉపాధ్యాయులు నాగరాజు అమోఘమని ఎస్టియుపై ప్రశంసలు కురిపించారు. ఈ కార్యక్రమంలో ఎస్టీయూ జిల్లా అధ్యక్షుడు రమణారెడ్డి, ప్రధాన కార్యదర్శి రామాంజనే యులు, ఉపాధ్యాయులు మల్లికార్జున, మునీంద్ర, మస్తాన్ వలి, రజనీకుమారి, పిడి ప్రభాకర్, నారాయణస్వామి, కృష్ణ సుభాష్ పాల్గొన్నారు.

ఎమ్మెల్యే గుమ్మనూరు విలేకరులకు క్షమాపణ చెప్పాలి

- వార్త రాశారని విలేకరులను రైలు పట్టాలపై పడుకోబెట్టేందుకు వెనకాడనని అనడం దారుణం
- పత్రికా స్వేచ్ఛగా అణగదొక్కేందుకు యత్నించడం తగదు
- సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్

విశాలాంధ్ర-అనంతపురం: మీడియాపై గుమ్మనూరు వ్యాఖ్యలు క్షమించరానిదని పాత్రికేయులకు క్షమాపణ చెప్పాలని సిపిఐ జిల్లా కార్యదర్శి సి.జాఫర్ బుధవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గుంతకల్ ఎమ్మెల్యేగా గుమ్మనూరు జయరాం గెలిచిన తర్వాత అహంకారంతో తనపై అసత్య వార్తలు రాశారనే నెపంతో పాత్రికేయులను రైళ్ల పట్టాలపై పండ పెట్టేందుకు కూడా వెనకాడనని అని ఆయన పత్రికా స్వేచ్ఛను అణగదొక్కడానికి ప్రయత్నిస్తున్నాడన్నారు. పాత్రికేయులపై గుమ్మనూరు చేసిన వ్యాఖ్యలు తక్షణమే వెనక్కి తీసుకొని పాత్రికేయులకు క్షమాపణ చెప్పాలని సిపిఐ జిల్లా సమితి డిమాండ్ చేస్తుందన్నారు. ఒక శాసన సభ్యుడిగా హుందాగా వ్యవహరించాల్సిన గుమ్మనూరు ఈ విధంగా మాట్లాడడం తగదన్నారు. ఆయన తీరు ఇలాగే ఉంటే అనంత జిల్లాలో రాజకీయ భవిష్యత్తు ఉండదని హెచ్చరించారు. పాత్రికేయులకు తన సంపూర్ణ సంఘీభావం తెలుపుతున్నట్లు పేర్కొన్నారు.

మహిళల సమస్యలపై అందరూ దృష్టి సారించాలి

- న్యాయ సేవాధికార సంస్థ సభ్యులు

విశాలాంధ్ర-అనంతపురం బ్యూరో: ప్రస్తుత సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై బుధవారం ఇండియన్ మెడికల్ అసోసియేషన్ హాల్‌లో ఒడ్స్ సంస్థ, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ వారి ఆధ్వర్యంలో ఐజేయం వారి సహకారంతో కన్వర్జెన్సీ మీటింగ్ విత్ గవర్నమెంట్ డిపార్ట్మెంట్స్‌తో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా శివ ప్రసాద్ జిల్లా న్యాయ సేవాధికార సంస్థ కార్యదర్శి వనజాక్షి, పిడి ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ మహబూబ్ బాషా, డీఎస్పీ ఉమెన్ పోలీస్ స్టేషన్, వనజాదేవి, ఎస్ఎస్ఏ, రెడ్స్ డైరెక్టర్ భానుజా హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి రెడ్స్ భానుజ మాట్లాడుతూ... హ్యూమన్ ట్రాఫికింగ్ బాండెడ్ లేబర్ గురించి ఈ సమావేశం గురించి ఈ కన్వర్జెన్సీ మీటింగ్ ఏర్పాటు చేయడం చాలా మంచి పరిమాణమని, ఈ సమావేశం వల్ల బాధితులకు ఎంతో ఉపయోగకరమని తెలియజేశారు. ముఖ్య అతిథులుగా హాజరైన శివ ప్రసాద్ మాట్లాడుతూ... హ్యూమన్ ట్రాఫికింగ్ అనేది సామాజిక రుగ్మత కొందరు ఆర్థిక ఇబ్బందులలో ఉండే వారిని గురించి మాయమాటలు చెప్పి మంచి జీతం వస్తుందని వ్యభిచార గృహాలకు అమ్మడం, కొంతమంది పెళ్లి పేరుతో మోసం చేస్తున్నారని, అలాంటి వారి పట్ల జాగ్రత్తగా ఉండాలన్నారు. అనంతరం.. డీఎస్పీ మహబూబ్ బాషా మాట్లాడుతూ.. మహిళా పోలీస్‌స్టేషన్లలో మహిళలకు సంబంధించి కేసులు ప్రత్యేకంగా చూడబడును.. ఎవరికైనా మహిళలకు అన్యాయం జరిగినప్పుడు స్టేషన్‌కు వచ్చి వారి బాధను తెలుపుకోవచ్చు బాధితులకు కచ్చితంగా న్యాయం చేస్తామని తెలిపారు.

వైసిపి కార్యకర్తలపై దాడులు ఆపకుంటే ప్రజాస్వామ్య పోరాటం తప్పదు

వైసీపీ జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి

విశాలాంధ్ర బ్యూరో-అనంతపురం : అనంతపురం జిల్లాలో లా అండర్ ఆర్డర్ పూర్తిగా క్షీణించిందని వైసీపీ అనంతపురం జిల్లా అధ్యక్షుడు అనంత వెంకటరామిరెడ్డి విమర్శించారు. ప్రజాప్రతినిధులుగా పనిచేసిన వాళ్ళ నియోజకవర్గానికి ప్రతిపక్ష నాయకులు పోతుంటే అడ్డుకోవడం నీచమైన సంస్కృతిన్నారు. ఎవరైనా ఫిర్యాదు చేయడానికి వెళితే రివర్స్ కేసులు పెడుతున్నారని ఆరోపించారు. బుధవారం వైసీపీ జిల్లా కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ కూటమి అధికారంలోకి వచ్చాక అనంతపురం జిల్లాలో శాంతిభద్రతలు క్షీణించాయిని, పోలీసు, రెవెన్యూ శాఖలు నిర్వీర్యం అయ్యాయి జిల్లా ఉన్నతాధికారులు చేతగాని వాళ్లలా ఏమీ చేయలేని పరిస్థితిలో ఉన్నారని వారు. ఆస్తులు అమ్మాలన్నా.. కొనాలన్నా.. చివరకు అన్నదమ్ముల ఆస్తులు భాగాలు పంచుకోవాలన్నా టీడీపీ నేతల పర్మిషన్ తీసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందన్నారు. సమావేశంలో వైసీపీ జిల్లా ఉపాధ్యక్షుడు కొండ్రెడ్డి ప్రకాష్‌రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు ఆలమూరు శ్రీనివాస్‌రెడ్డి, నాగన్న, వైసీపీ టాస్క్‌ఫోర్స్ కమిటీ సభ్యుడు రమేష్ గౌడ్, వైసీపీ అనుబంధ సంఘాల అధ్యక్షులు శ్రీదేవి, సాకే చంద్రశేఖర్, ఎద్దుల అమర్నాథ్‌రెడ్డి, ఓబిరెడ్డి, సైఫుల్లా బేగ్, నరసింహులు, చంద్రశేఖర్ యాదవ్ పాల్గొన్నారు.

ముఖ్యమంత్రికి ఆర్యవైశ్య రాష్ట్ర కార్పోరేషన్ డైరెక్టర్ కృతజ్ఞతలు

జనవరి 31 శ్రీవాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా ప్రకటించడంపై హర్షం

విశాలాంధ్ర-డి.హీరేహాళ్ : మండలం జనవరి 31వ తేదీన శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని అధికారికంగా నిర్వహించాలని ప్రకటించిన కూటమి ప్రభుత్వానికి రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ నాగవల్లి వెంకటేశప్ప (నాగల్లి రాజు) కృతజ్ఞతలు తెలియజేశారు బుధ వారం మండల కేంద్రంలోని శ్రీ శివలింగ తాత మఠంలో విలేకరులతో మాట్లా డుతూ ఆర్యవైశ్యుల ఇలవేల్పు శ్రీవాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవారి ఆత్మార్పణ దినోత్సవం ప్రతి ఏటా మాఘ శుద్ధ విదియ నాడు నిర్వహిం చడం ఆర్యవైశ్యుల సాంప్రదాయమని, ఎన్నికల ముందు శ్రీ వాసవి మాత ఆత్మార్పణ దినోత్సవాన్ని ప్రభుత్వ అధికారికంగా నిర్వహించాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు యువగళం రథసారథి ప్రస్తుత మంత్రి లోకేష్ డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్‌ను కోరగా మేనిఫెస్టో లో పొందుపరిచారని, మాటకు కట్టుబడి నేడు జీవో నంబర్ 181 ద్వారా ఉత్తర్వులు ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. అలాగే రాష్ట్రప్రభుత్వం కూడా ఆనవాయితీగా శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి ఇంద్ర కీలాద్రి అమ్మవారికి అలాగే భద్రాద్రి రామయ్యకు పట్టువస్త్రాలు సమర్పిస్తున్నారని, ఇలాగే ప్రభుత్వ కార్యక్రమంలో భాగంగా పశ్చిమ గోదావరి జిల్లా పెనుగొండ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారికి కూడా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పట్టువస్త్రాలు సమర్పించడం పట్ల ఆర్యవైశ్య సంఘాలు హర్షం వ్యక్తం చేశాయి ఈ సందర్భంగా ముఖ్యమంత్రి చంద్రబాబుకు మంత్రి లోకేష్ కు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ కు ధన్యవాదాలు తెలిపాయి.

పురాతన ఆలయాలను పర్యాటక రంగంలో చేర్పించండి...

విశాలాంధ్ర-తాడిపత్రి: తాడిపత్రి ప్రాంతంలోని పురాతన దేవాలయాలను ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగంలో చేర్పించి, దర్శనీయ ప్రదేశాలుగా మార్చే విధంగా చర్యలు చేపట్టాలని బిజెపి నాయకులు బుధవారం బిజెపి జిల్లా కార్యాలయంలో 20 సూత్రాల అమలు కమిటీ చైర్మన్ లంకా దినకర్‌ను కలిసి విన్నవించుకున్నారు. పెన్నా నది ఒడ్డున వెలసిన బుగ్గ రామలింగేశ్వర స్వామి, చింతల వెంకటరమణ స్వామి, ఆలూరు కోన రంగనాథ స్వామి పెద్దపప్పూరు మండలం చిన్న పప్పూరు గ్రామం, పెన్నా నది ఒడ్డున వెలసిన అశ్వర్థ నారాయణ స్వామి దేవాలయాలను ఆంధ్రప్రదేశ్ పర్యాటక రంగంలో చేర్పించాలన్నారు. తాడిపత్రి ప్రాంత యువతి, యువకులకు పర్యాటక రంగంలో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఓబిసి మోర్చా రాయలసీమ జోన్ ఇంచార్జ్, రజక కార్పొరేషన్ డైరెక్టర్ రామాంజనేయులు, పోతుల గంగాధర్ యాదవ్, గజ్జల పృథ్వీనాథరెడ్డి, నారాయణస్వామి పాల్గొన్నారు.

మూల్యంలో మురుగు తొలగించండి

విశాలాంధ్ర-కణేకల్లు : మండలంలోని మాల్యం గ్రామంలో ఫిబ్రవరి నెల 3,4,5 తేదీ వరకు శ్రీ సుంకులమ్మ దేవాలయం ఉత్సవాలను దృష్టిలో ఉంచుకుని పురవీధుల్లో ఏరులై పారుతున్న మురుగునీటికి అడ్డుకట్టవేయాలని పంచాయతీ కార్యదర్శి శానిటేషన్ ఎంపీడీవో ఇంజనీరింగ్ అసిస్టెంట్ హనుమంతుకు పలువురు నాయకులు వినతిపత్రం సమర్పించారు. 4వ తేదీ పురవీధుల్లో స్వామివారి రథం ఊరేగింపు ఉంటుందని, మురుగు నీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరారు. కార్యక్రమంలో బీజేపీ మండలాధ్యక్షుడు కే.తిప్పేస్వామి, బిజెపి మాజీ మండలాధ్యక్షుడు మల్లయ్య చౌదరి, జిల్లా కార్యదర్శి విజయకుమార్, బిజెపి కార్యవర్గ సభ్యులు చిక్కన్న, బజరంగదళ్ మండల అధ్యక్షుడు రమేష్, క్రాంతికుమార్, యాదవ్, సంతోష్‌కుమార్, టిడిపి నాయకుడు వంద్రన్న పాల్గొన్నారు

రహదారి భద్రతా నియమాలు పాటించాలి

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: రహదారి భద్రతా నియమాలను ప్రతి ఒక్కరూ పాటించడం ద్వారా ప్రమాదాలను నివారించడం సాధ్యమవుతుందని బొమ్మనహాళ్ ఎస్ఐ నబీరసూల్ తెలిపారు. బుధవారం బొమ్మనహాళ్లోని ప్రతిభ, మేథా ఇంగ్లీష్ మీడియం ప్రవేటు పాఠశాలల్లోని బస్సుల డ్రైవర్లు, బస్సుల ఫిట్నెస్, బస్సులకు సంబంధించిన ఆర్సీ, డ్రైవర్ల డ్రైవింగ్ లైసెన్సులు ఎస్ఐ పరిశీలించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం, సెల్ఫోన్ డ్రైవింగ్ కారణంగా ప్రమాదాలు జరుగుతున్నాయన్నారు. ఫిట్‌నెస్ లేని వాహనాలను నడపడం ప్రమాదకరమన్నారు. విద్యార్థులు బస్సులో ఉన్నప్పుడు రాష్ డ్రైవింగ్, ఓవర్ స్పీడ్తో నడపరాదన్నారు. విద్యార్థులను బస్సులో ఎక్కించుకునేటప్పుడు, దింపే సమయాల్లో జాగ్రత్తలు పాటించాలన్నారు. విద్యార్థులను బస్సులో ఉన్నప్పుడు రోడ్లపై ఇష్టారాజ్యంగా బస్సులు నడిపితే చర్యలు తప్పవని హెచ్చరించారు.

బస్సు డ్రైవర్లకు పివికెకెలో శిక్షణ

విశాలాంధ్ర-జెఎన్‌టీయూఏ : పీ.వి.కే ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ కళాశాలలో మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ దాసరి శ్రీనివాసులు స్కూలు, కాలేజీల బస్సు డ్రైవర్లకు డ్రైవింగ్‌పై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ప్రిన్సిపల్ బండి రమేష్ బాబు ఆధ్వర్యంలో మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ శ్రీనివాసులు మాట్లాడుతూ.. ప్రమాదాలను ఎలా నివారించాలి? వాహనాలను సురక్షితంగా నడిపే మార్గదర్శకాలు వివరించారు. నగర కళాశాలలు, స్కూళ్లకు చెందిన 200 మంది బస్సు డ్రైవర్లు, క్లీనర్లు పాల్గొన్నారు.

బొలెరో వాహనాన్ని ఢీకొని వ్యక్తి మృతి

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: డి.హీరేహల్ గ్రామంలో గోవిందరెడ్డి జాజిరకల్ గ్రామ శివారులో ఉన్న తన పొలానికి మోటార్ సైకిల్‌లో పోతుండగా, ముందర వెళ్లే బొలెరో వాహనాన్ని ఢీకొట్టి గాయపడ్డాడు. బళ్లారి ప్రభుత్వ హాస్పిటల్‌కి తరలించగా, చికిత్స పొందుతూ బుధవారం మధ్యాహ్నం మృతి చెందాడు. భార్య పార్వతి ఇచ్చిన పిర్యాదు మేరకు ఎస్ఐ గురు ప్రసాద్‌రెడ్డి కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు

కలెక్టర్‌ను కలసిన రెవెన్యూ అసోసియేష్ సభ్యులు

విశాలాంధ్ర-అంతపురం: నూతనంగా ఎన్నికైన రెవెన్యూ ఎంప్లాయిస్ స్పోర్ట్స్, కల్చరల్ అసోసియేషన్ సభ్యులు బుధవారం కలెక్టర్ వినోద్ కుమార్.విను మర్యాద పూర్వకంగా కలసి శాలువా కప్పి సన్మానించి జ్ఞాపికను అందజేశారు. కలెక్టర్ .. రెవెన్యూ ఎంప్లాయిస్ స్పోర్ట్స్, కల్చరల్ అసోసియేషన్ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ ఎంప్లాయిస్ స్పోర్ట్స్, కల్చరల్ అసోసియేషన్ ప్రెసిడెంట్‌గౌని సంజీవరెడ్డి, సెక్రటరీ పుట్లూరు హరిప్రసాద్‌రెడ్డి, ట్రెజరర్ కే.శ్రీనివాస మూర్తి, వైస్ ప్రెసిడెంట్‌లు టీ.హరిప్రసాద్, ఎస్.చంద్రరేఖ, పి.మారుతి ప్రసాద్‌రెడ్డి, జాయింట్ సెక్రెటరీలు దాసరి భరత్‌కుమార్, పి.నారాయణస్వామి పాల్గొన్నారు.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి

www.visalaandhra.com

కర్నూలు, గురువారం 30, జనవరి 2025

పేరూరు కాలువ నిర్మాణానికి రూ.200 కోట్లు, భూసేకరణకు రూ.51కోట్లు కేటాయించాలి

- హంద్రీనీవా లైనింగ్‌పై రైతుల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయి..
- మంత్రి పయ్యావులతో ఎమ్మెల్యే పరిటాల సునీత, పరిటాల శ్రీరామ్..

విశాలాంధ్ర-ధర్మవరం : డివిజన్ పరిధిలోని పేరూరు కాలువ నిర్మాణానికి భూసేకరణకు నిధులు కేటాయించాలని రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత, ధర్మవరం నియోజకవర్గ ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవను కోరారు. బుధవారం వారు అనంతపురంలోని పయ్యావుల నివాసానికి వెళ్లి.. పలు అంశాలపై చర్చించారు. ముందుగా ఎమ్మెల్యే సునీత అనంతపురంలోని తన క్యాంప్ కార్యాలయంలో హంద్రీ-నీవా అధికారులతో సమావేశం నిర్వహించారు. జీడిపల్లి నుంచి పేరూరు ప్రాజెక్టుకు నీరందించే పనుల పురోగతి గురించి చర్చించారు. భూసేకరణ, కాలువలు, పంపుహౌస్‌లు, రిజర్వాయర్ల నిర్మాణానికి అవసరమైన నిధుల గురించి తెలుసుకున్నారు. సమగ్రమైన సమాచారంతో ఎమ్మెల్యే సునీతతో పాటు పరిటాల శ్రీరామ్ ఆర్థిక శాఖ మంత్రి పయ్యావులను కలిశారు. ప్రాజెక్టుకు సంబంధించిన అన్ని అంశాలను మంత్రికి వివరించారు. జీఓ నెంబర్ 59 ప్రకారం జీడిపల్లి రిజర్వాయర్ నుంచి పేరూరు ప్రాజెక్ట్ వరకు 54కిలోమీటర్లు కాలువ తవ్వాల్సి ఉందన్నారు. గత ఐదేళ్లలో ఈ పనులు ఒక్క అడుగు కూడా ముందుకు పడలేదన్నారు. పెండింగ్ పనులు, 4 పంపు హౌస్‌ల నిర్మాణాలతో పాటు పుట్టకనుమ, సోమరవాండ్లపల్లి ప్రాజెక్టల నిర్మాణ పనులు ప్రారంభించాలన్నారు. ఇందులో భూసేకరణ జరగాల్సి ఉందన్నారు. పేరూరు ప్రాజెక్ట్ కాలువ త్రవ్వకం కోసం చేసిన 266 ఎకరాల భూసేకరణ పరిహారం బిల్లులు 14కోట్లు సీఎఫ్ఎంఎస్‌లు అప్‌లోడ్ చేశారని.. నిధులు విడుదల చేయాల్సి ఉందన్నారు. కాలువ భూ సేకరణ కోసం 51 కోట్లు బడ్జెట్ కేటాయించాలని విజ్ఞప్తి చేశారు. సీఎఫ్ఎంఎస్ పోర్టల్లో భూసేకరణ, కాలువ నిర్మాణం పనుల బిల్స్ అప్లోడ్ చేయడానికి హెూల్డ్ ను తీసివేయాలన్నారు. పేరూరు కాలువ పనులు చేపట్టడానికి 200 కోట్ల బడ్జెట్ కేటాయించి.. నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. మరోవైపు హంద్రీనీవా కాలువ లైనింగ్ పనులపై రైతుల నుంచి తీవ్ర అభ్యంతరాలు వ్యక్తమవుతున్నాయని.. వీటిని పరిగణలోకి తీసుకోవాలన్నారు. లైనింగ్ బదులు కాలువ వెడల్పు చేయాలని రైతులు కోరుతున్నట్టు వివరించారు. తప్పనిసరి పరిస్థితుల్లో లైనింగ్ చేయాల్సి వస్తే... కాలువ గట్లకు ఇరు వైపులా చేసి... క్రింది భాగం వదిలేయాలన్నారు. అలాగే ననసకోట ఎంజేపీ బాలికల గురుకుల పాఠశాలలో బాలికల జూ.కాలేజీ మంజూరుకు ఫైనాన్సియల్ క్లియరెన్స్ ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. అన్ని అంశాలపై మంత్రి పయ్యావుల సానుకూలంగా స్పందించారు. సీఎం చంద్రబాబుతో పాటు సంబంధిత అధికారులతో వీటిపై చర్చించి త్వరలోనే సానుకూలమైన నిర్ణయం తీసుకుంటామని హామీ ఇచ్చారు.

అధికారులు హాజరుకాని సమావేశం ఎందుకు?

విశాలాంధ్ర-అమరాపురం: అమరాపురం మండల సర్వసభ్య సమావేశం బుధవారం ఎంపీపీ ఈరన్న అధ్యక్షతన ఎంపీడీవో రామారావు సమక్షంలో మండల పరిషత్ సమావేశ భవనంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ కృష్ణమూర్తి, ఈ ఓఆర్‌డి నాగముని, ఆర్ ఐ విన్సెంట్ పాల్ ,ఏపీఎం ముత్యాలప్ప, ఎంఈఓ వెంకటరమణ నాయక్ హాజరయ్యారు. ఎంపీటీసీలు హనుమంత రాయప్ప, కెంచప్ప, కోఆప్షన్ మెంబర్ రసూల్‌బాషా, నాగభూషణ్‌లు మాట్లాడుతూ మండల స్థాయి అధికారులు రాని సమావేశం ఎందుకని ప్రశ్నించారు. అనంతరం గత ప్రభుత్వంలో రైతులకు ఇచ్చిన రైతు భరోసా వంటి సంక్షేమ పథకాలు ఎక్కడ అని కూటమి ప్రభుత్వం రైతులకు ఏమి చేసిందని ఎంపిటిసిలు హనుమంత రాయ, నారాయణప్పలు ప్రశ్నించారు. ఏపీఓ జగదీష్ మాట్లాడుతూ ఉపాధి హామీ ద్వారా మండల వ్యాప్తంగా ప్రతి పంచాయతీకి 25 ఫారం పండ్లను మంజూరు చేసినట్లు దీని ద్వారా భూగర్భ జలమట్టం పెరగడానికి అవకాశం ఉందని అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కూలీలు చేసిన పనులకు సక్రమంగా కొలతలు తీసుకునే విధంగా కృషి చేయాలని కోఆప్షన్ మెంబర్ రసూల్ భాషా తెలిపారు. వెలుగు శాఖ తరపున ఏపీఎం ముత్యాలప్ప మాట్లాడుతూ ప్రభుత్వం మహిళ సంఘాలకు అందిస్తున్న రుణాలతో పాటు టైలరింగ్ ఎంబ్రాయిడింగ్ వంటి శిక్షణ పై వివరించారు. వీరాపురంలో మహిళా సంఘాలలో డబ్బులు స్వహా అయినట్లు దీనిపై వివరణ ఇవ్వాలని సభ్యులు డిమాండ్ చేశారు. విచారణ చేపట్టినట్లు ప్రస్తుతం పిడి కలెక్టర్ స్థాయిలో నివేదిక ఉన్నట్లు ఏపీఎం వివరించారు. ఇందులో బ్యాంక్ అధికారుల ప్రమేమున్నట్లు సభ్యులు ఏపీఎం దృష్టికి తెచ్చారు.

ఎమ్మెల్యే జయరాం వ్యాఖ్యలు అప్రజాస్వామికం

- వ్యతిరేక వార్తలు రాస్తే దౌర్జన్యం చేస్తారా?
- ఏపీయూడబ్ల్యూజే ధర్మవరం రెవెన్యూ డివిజన్ ఖండన

విశాలాంధ్ర-ధర్మవరం: జర్నలిస్టులపై బెదిరింపు ధోరణిలో వ్యాఖ్యలు చేసిన గుంతకల్లు ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం మీడియాకు వెంటనే క్షమాపణలు చెప్పాలని ఏపీయూడబ్ల్యూజే ధర్మవరం రెవెన్యూ డివిజన్ అధ్యక్షులు జూనపాటి మోహన్, ప్రధాన కార్యదర్శి జాంపుల అజయ్ చౌదరి డిమాండ్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఎమ్మెల్యే వ్యాఖ్యలు అప్రజాస్వామికం ధర్మవరం రెవెన్యూ డివిజన్ ఏపీయూడబ్ల్యూజే తరపున తీవ్రంగా ఖండిస్తున్నాం అని తెలిపారు.బాధ్యత కలిగిన శాసనసభ్యుడై ఉండి బెదిరింపులు, దౌర్జన్యాలకు పాల్పడడం దారుణం అని,జరిగిన తప్పులను సరిదిద్దుకోవాల్సిందిపోయి, వ్యతిరేక వార్తలు రాసిన విలేకరులను రైలు పట్టాలపై పడేయాల్సి వస్తుందని హెచ్చరించడం ప్రజాస్వామ్యానికి విఘాతం కలిగించే అంశం అని మండి పడ్డారు. దీనిని ప్రజాస్వామ్యవాదులందరూ ఖండించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.ఎమ్మెల్యే గుమ్మనూరు జయరాం వెంటనే పాత్రికేయులకు క్షమాపణ చెప్పి తమ తప్పును సరిదిద్దుకోవాలి అని తెలిపారు.ఇలాంటివి పునరావృతం కాకుండా చూసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ప్రజా ప్రతినిధులు పాత్రికేయుల మధ్య సమన్వయం, సామరస్యం చాలా అవసరం అని తెలిపారు. ఈ విషయాన్ని ఎమ్మెల్యే జయరాం గ్రహించాలి అని తెలిపారు.

పరిశ్రమల స్థాపన ద్వారానే ఆర్థిక ప్రగతి

– కలెక్టర్ టీఎస్ చేతన్

విశాలాంధ్ర-పుట్టపర్తి : జిల్లాలో పరిశ్రమల స్థాపన ద్వారానే ఆర్థిక ప్రగతి సాధ్యమని కలెక్టర్ టీఎస్ చేతన్ పేర్కొన్నారు. బుధవారం కలెక్టరేట్లు జిల్లా పరిశ్రమల మరియు ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం నిర్వహించారు. తొలుత కలెక్టర్ జిల్లా పరిశ్రమల శాఖ పనితీరుపై సమీక్షించారు. అనంతరం మాట్లాడుతూ పరిశ్రమల ఏర్పాటుకు సంబంధించి ఔత్సాహిక పారిశ్రామిక వేత్తలకు ప్రభుత్వపరంగా చేయూతనివ్వాలని సూచించారు. నూతన పారిశ్రామిక విధానాన్ని ప్రభుత్వ నిబంధనల మేరకు అమలు చేయాలన్నారు. అర్హులైన ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ ఓసీలతో పాటు మహిళలకు ప్రభుత్వ మార్గదర్శకాలపై అవగాహన కల్పించి ఉత్పత్తి మరియు సేవారంగం పరిశ్రమల స్థాపనకు సంబంధించి ప్రోత్సహించాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా సూక్ష్మ, చిన్న, మధ్య పరిశ్రమల స్థాపనకు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలపై అవగాహన కల్పించి చైతన్యపరచాలని సూచించారు. సింగిల్ డెస్క్ పోర్టల్ ద్వారా వచ్చిన దరఖాస్తులను పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. పరిశ్రమల అనుమతుల కోసం వచ్చిన దరఖాస్తులు ఎన్ని ఆమోదం పొందాయన్న వివరాలను అడిగి తెలుసుకున్నారు. రుణాలు మంజూరుకు చర్యలు తీసుకోవాలని సూచించారు. 12 దరఖాస్తులకు పెట్టుబడి, విద్యుత్ వడ్డీ రాయితీలకు 40 లక్షలు కలెక్టర్ సమావేశంలో ఆమోదించారు. 14 పరిశ్రమల స్థాపనకు సంబంధించి జిల్లా కాలుష్య నియంత్రణ మండలితో పాటు ఫ్యాక్టరీ ఇన్‌స్పెక్టర్ ప్రత్యేక చొరవ చూపాలని ఆదేశిం చారు. జిల్లాలో 72 క్లైములు లక్ష్యం కాగా 16 అదనంగా రావడం పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు. సమావేశంలో పరిశ్రమల జనరల్ మేనేజర్ నాగరాజు, ఏబీసీ జోనల్ మేనేజర్ సోనీ సహాని, సాంఘిక సంక్షేమ శాఖ అధికారి శివరంగ ప్రసాద్, డిక్కీ జోనల్ అధ్యక్షుడు కోలా వెంకటరమణ సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

వ్యవసాయ కార్మిక సంఘం నూతన కమిటీ ఎన్నిక

విశాలాంధ్ర-పుట్టపర్తి : వ్యవసాయ కార్మిక సంఘం నూతన కమిటీని బుధవారం ఎన్నుకున్నారు. సాయి అరామంలో ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు అనుబంధ సంఘం జిల్లా కౌన్సిల్ సమావేశం ఏర్పాటుచేయగా ఈ సమావేశానికి ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కార్యదర్శి ఆవుల శేఖర సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ రైతు సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కాటమయ్య మహిళా సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు పద్మావతమ్మ వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి కేశవరెడ్డి ఆధ్వర్యంలో వ్యవసాయ కార్మిక సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. జిల్లా అధ్యక్షులుగా బాలస్వామి, ప్రధాన కార్యదర్శిగా కదిరప్ప, సహాయ కార్యదర్శిగా రమణ, 40 మంది సంఘం కమిటీ సభ్యులుగా ఎన్నుకున్నారు.

సమన్వయంతో, సానుకూల దృక్పథంతో ముందుకు వెళ్లాలి

విశాలాంధ్ర-ధర్మవరం: ప్రభుత్వ ఉద్యోగులు సమన్వయంతో సానుకూల దృక్పథంతో ముందుకు వెళ్లినప్పుడే విజయం చేకూరుతుందని ఎంపీడీవో సాయి మనోహర్ తెలిపారు. పట్టణంలోని ఎంపీడీవో కార్యాలయంలో సర్వసభ్య సమావేశం నిర్వహించారు. 11 అంశాలపై చర్చించారు. అనంతరం వారు మాట్లాడుతూ మన ధర్మవరం-మనందరి ధర్మవరం థీమ్‌తో అందరూ నిర్వహించాలని తెలిపారు. అదేవిధంగా ఎండా కాలంలో నీటి కొరత ఉండకుండా ఎప్పటికప్పుడు చర్యలు తీసుకోవాలని తెలిపారు. అడవులకు నిప్పు, దొంగతనాలపై విస్తృతంగా చర్చించారు. భివృద్ధి రూపకల్పనకు సభ్యులు సలహా సూచనలు అందజేశారు. మోడల్ మండలముగా ధర్మవరంను తీర్చిదిద్దుకోవాలని, అది కేవలం టీంతోనే సాధ్యపడుతుందని తెలిపారు. మండలంలో జీవన ధార అనే కమిటీని ఏర్పాటు చేశామని, ఈ కమిటీ ద్వారా వేసవికాలంలో నీటి సమస్య లేకుండా చూసుకోవడం, కమాండ్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు తర్వాత సెల్ఫోన్ ఏర్పాటు కూడా చేయడం జరుగుతుందని తెలిపారు. రూరల్ ఎస్సై శ్రీనివాసులు బాల్య వివాహాలు, చట్టపరంగా నడుచుకోవాల్సిన అంశాలను వివరించారు. కార్యక్రమంలో ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు ప్రతాపరెడ్డి, ఎంపీపీ రమాదేవి, రూరల్ ఎస్సై శ్రీనివాసులు, డాక్టర్ పుష్పలత, సర్పంచులు, ఎంపీడీవో కార్యాలయ అధికారులు, మండల స్థాయి అధికారులు, ఎంపీటీసీలు, పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులను చదువూ అంటూ ఒత్తిడికి గురిచేయవద్దు..

చదువుతో పాటు క్రీడలు కూడా అంతే ముఖ్యం

హాకీ పోటీల ముగింపులో పరిటాల శ్రీరామ్

విశాలాంధ్ర-ధర్మవరం: విద్యార్థులను చదువుల పేరుతో ఒత్తిడి చేయవద్దని వారికి చదువుతోపాటు క్రీడలు కూడా అంతే ముఖ్యము అని ధర్మవరం టిడిపి నియోజకవర్గం ఇన్చార్జ్ పరిటాల శ్రీరామ్ తెలిపారు. ఈ సందర్భంగా ఆర్డీటీ మైదానంలో గత కొన్ని రోజులుగా జరుగుతున్న అంతర్ జిల్లా జూనియర్ ఉమెన్ హాకీ ఛాంపియన్ షిప్ పోటీలు ముగిసాయి. ఆర్డీటీ డా.విన్సెంట్ ఫెర్రర్ మెమోరియల్ పేరుతో నిర్వహించిన ఈ పోటీలు 13వ సారి కావడం విశేషం అని తెలిపారు.ఈ పోటీల్లో మొత్తం 17టీంలు పాల్గొంటే, నాలుగు టీంలు సెమీ ఫైనల్స్‌కు వచ్చాయని తెలిపారు. ఫైనల్ పోటీల్లో శ్రీ సత్యసాయి జిల్లా విజేత నిలిచిందన్నారు. అనంతరం పరిటాల శ్రీరామ్ విజేతలను, రన్నర్స్‌ను అభినందించారు. వారికి బహుమతులు కూడా ప్రదానం చేశారు. ఈసందర్భంగా శ్రీరామ్ మాట్లాడుతూ ఆర్డీటీ సంస్థ గత 20ఏళ్లుగా ఈ పోటీలు నిర్వహించడం ఎంతో అభినందనీయం అన్నారు. కేవలం హాకీ మాత్రమే కాకుండా మూడు దశాబ్దాలుగా ఎంతో మంది క్రీడాకారులను అందించిందన్నారు. తల్లిదండ్రుల ఆలోచన విధానంలో చాలా మార్పులు రావాలని.. పిల్లలకు చదువులతో పాటు క్రీడలు కూడా చాలా ముఖ్యమన్నారు. క్రీడల్లో పాల్గొంటే శారీరక ధృడత్వంతో పాటు మానసిక ఉల్లాసం ఉంటుందన్నారు. అది చదువుకు కూడా ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. ఇప్పుడు ఓడిపోయిన వారు బాధపడాల్సిన అవసరం లేదన్నారు. మొత్తం 17టీంలు పాల్గొంటే.. టాప్-4కి రావడం అంత ఈజీ కాదన్నారు. మీరు క్రీడల్లో చూపిన పోరాట స్ఫూర్తిని జీవితంలో కూడా చూపించాలని అన్నారు. అలాగే జీవితంలో పది మందికి స్ఫూర్తిగా నిలవాలన్నారు. ఇలాంటి అవకాశాలను కల్పిస్తున్న ఆర్డీటీ సంస్థ భవిష్యత్‌లో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు.

ఏఐఎస్ఎఫ్ జిల్లా మహా సభను విజయవంతం చేద్దాం

ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి నరసింహులు

విశాలాంధ్ర-కదిరి : నేడు కదిరిలో జరగనున్న అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా మహా సభను విజయవంతం చేద్దామని ఏఐవైఎఫ్ జిల్లా ఆర్గనైజింగ్ కార్యదర్శి ఎం.నరసింహులు తెలిపారు. బుధవారం ఆయన సీపీఐ పార్టీ కార్యాలయంలో మాట్లాడుతూ ఎన్జీవో హెూమ్‌లో సీపీఐ జిల్లా ప్రథమ జిల్లా మహా సభ ఉదయం 11గంటలకు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమానికి ఏఐవైఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నక్కి లెనిన్‌బాబు, సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్యయాదవ్, ఏఐవైఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు సంతోష్, ముఖ్య అతిథులుగా హాజరుకానున్నారని తెలిపారు. జిల్లాలోని యువతీ, యువకులు, అన్ని ప్రజా సంఘాల నాయకులు, కార్యకర్తలు విచ్చేసి ఈ కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కోరారు.

వైసీపీ నుండి జనసేనలోకి 200 కుటుంబాలు భారీ చేరిక

విశాలాంధ్ర-ధర్మవరం : జనసేన పార్టీ అధ్యక్షులు పవన్ కళ్యాణ్ సిద్ధాంతాలు నచ్చి వైసీపీ పార్టీ నుండి జనసేన పార్టీలోకి జనసేన పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి సమక్షంలో ధర్మవరం పట్టణంలోని కోటలోని 12 వార్డు కౌన్సిలర్ ఉమా దేవి, తొండమల రవి ఆధ్వర్యంలో 200 కుటుంబాలు చేరారు. చేరిన వారి పేర్లు శివ, సోము, అభిమన్యు, మూర్తి, మధు, గుర్రప్ప, విజయ్, శివతేజ, శివప్రసాద్, అశోక్, సాంబ, బాబు,త్రిలోక్, అరుణ్, రాజు, వంశీ, నిమలకుంట శివ,నారప్ప, గిరి, జగదీష్, శివ, సంకు మురళి, సంకు వెంకటేష్, సంకు కిట్టు, సత్తి, సుమంత్, అశోక్ కుమార్, కుళ్లాయప్ప సంకు భార్గవ్, అరుణ్, అక్కులప్ప, మహేష్, సుజిత్,సిద్ధార్థ, చంద్ర,వినోద్, వరదాపురం రంగ నాయుడు, శృతి, లావణ్య, శ్రావణి, ప్రభా, మక్కిశెట్టి లక్ష్మీ, ఐశ్వర్య, వసుంధర, రాధిక వీరందరికీ జనసేన రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలకం మధుసూదనరెడ్డి పార్టీ కండువా వేసి పార్టీలోకి సాదరణంగా ఆహ్వానించారు. కార్యకర్తలకు ఏ ఆపద వచ్చిన ముందు ఉంటానని హామీ ఇచ్చారు. ప్రతి ఒక్కరూ పవన్ కళ్యాణ్ సిద్ధాంతలకు అనుకూలంగా పని చేసి జనసేన పార్టీకి మంచి పేరు తేవాలని తెలియజేశారు. తొండమాల రవి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ధర్మవరం నియోజకవర్గం ఎంతో అభివృద్ధి చెందిందన్నారు ఇలాంటి నాయకులతో కలిసి పని చేయడం మేమెంతో గర్వపడుతున్నామని పేర్కొన్నారు. కార్యక్రమంలో గుంతకల్ నియోజకవర్గం ఇంచార్జ్ వాసగిరి మణికంఠ పాల్గొన్నారు.

వైసీపీ వర్గీయుడి దౌర్జన్యం

బాధిత ఆశావర్కర్‌ను పరామర్శించిన ఎన్డీఏ కార్యాలయ మంత్రి ఇన్‌చార్జి హరీష్ బాబు

విశాలాంధ్ర-ధర్మవరం : మండలంలోని ముచ్చు రామి గ్రామంలో వైసీపీ వర్గీయుడైన పెద్ద పక్కీ రప్ప దౌర్జన్యానికి దిగి, ఆశా వర్కర్ లక్ష్మీదేవి పై కట్టెతో దాడి చేయడంతో ఆమె చేయి విరిగి, తీవ్ర గాయాలు అయ్యాయి. ఈ విషయం తెలుసుకున్న వైద్య ఆరోగ్యశాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ నియోజకవర్గ ఇంచార్జ్ హరీష్ బాబు , ధర్మవరం దేవి నర్సింగ్ హెూమ్‌లో చికిత్స పొందుతున్న బాధిత మహిళను పరామర్శించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ బాధితురాలికి అత్యుత్తమ వైద్యం అందేలా చర్యలు తీసుకోవాలని హాస్పిటల్ సిబ్బందికి సూచించారు. పోలీస్ అధికారులతో మాట్లాడి దాడి చేసిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఎవరు నేరం చేసిన వదలకూడదు అని తెలిపారు. బాధితురాలి కుటుంబానికి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని హామీ ఇచ్చారు. మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం ఎలాంటి రాజీపడదని హరీష్ బాబు పునరుద్ఘాటించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు డోలా రాజారెడ్డి, మల్లికార్జున, తుంపర్తి నాగరాజు ,పి.రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

నేటి నుండి కెంచమాంబ దేవి ఉత్సవాలు

విశాలాంధ్ర-అమరాపురం: మండల పరిధిలోని ఉదుగూరు గ్రామంలో వెలసిన కుంచిటిగ సోమేనహళ్ళి జానకల్లు గోత్రానికి చెందిన ఆరాధ్య దైవం శ్రీ కెంచమాంబ దేవి పెద్ద యాత్ర ఉత్సవాలను నేటి నుండి ఫిబ్రవరి 5వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు కెంచమాంబ సేవాసమితి సభ్యులు సిద్దేశ్వర గౌడ్, గోవర్ధన్, మూరణ్ణప్ప, వీరలింగప్ప, చంద్రశేఖర్ గౌడ్,ప్రకాష్, జి,కుమార్, వీరలింగప్ప, హనుమంత రాయప్పలు తెలిపారు. నూతన విగ్రహ ప్రతిష్ఠాపన, విమాన గోపురం, ధ్వజస్తంభం, కుంబాభిషేకం గురువారం గంగాపూజ, గణపతిపూజ, వాస్తుహెూమం, కెంచమాంబ దేవి, తిమ్మప్ప స్వామి, ఆంజనేయస్వామి ప్రాణ ప్రతిష్ఠాపన, ధ్వజస్తంభం, మృత్యుంజయ హెూమం, నవగ్రహహెూమాలు, ఊరేగింపు ఉంటాయని తెలిపారు.

సబ్సిడీ రుణాలకు దరఖాస్తులు చేసుకోండి..

విశాలాంధ్ర-బుక్కపట్నం: స్వయం ఉపాధి సబ్సిడీ రుణాలు మంజూరు కోసం నేటి నుంచి ఫిబ్రవరి 7వ తేదీలోపు గ్రామ సచివాలయంలో దరఖాస్తు చేసుకోవాలని ఎంపీడీవో శ్రీనివాసులు తెలిపారు. బీసీ కార్పొరేషన్ ద్వారా 32 యూనిట్లు, ఈ బీసీ వారికి 5 యూనిట్లు, కాపు కార్పొరేషన్ ద్వారా 8 యూనిట్లు మంజూరయ్యాయి తెలిపారు. బీసీ, ఈ బీసీ వారు 21 నుంచి 60 సంవత్సరాలలోపు వయసున్నవారు, కాపు కార్పొరేషన్‌కు 21 నుంచి 50 సంవత్సరాల లోపు వారు కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్‌కార్డ్, రేషన్ కార్డలతో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

పాలినేని వారి పల్లిలో తీవ్ర నీటి ఎద్దడి

విశాలాంధ్ర-ఓడిసి రూరల్ : వేసవికాలం రాకముందే పాలినే నివాళ్ళపల్లి గ్రామంలో తీవ్ర నీటి ఎద్దడి నెలకొంది. ప్రజా ప్రతినిధులకు, అధికారులకు పలుమార్లు విన్నవించుకున్న స్పందన లేకపోవడంతో వ్యవసాయ బోరు బావుల వద్దకు వెళ్లి నీటిని తెచ్చుకుంటున్నామని గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 45 రోజులుగా గ్రామస్తులు నీటి కోసం తీవ్ర అవస్థలు పడుతున్నా, సర్పంచ్, కార్యదర్శి, ఎంపీటీసీ పట్టించుకోలేదని ఉన్నతాధికారులు నీటి సమస్యను పరిష్కరించాలని కోరుతున్నారు,

పథకాల పేరు మారని సర్కారు బడులు

విశాలాంధ్ర-నంబులపూలకుంట: కూటమి ప్రభుత్వం ఏర్పడి ఏడు నెలలు గడిచినా ప్రభుత్వ పాఠశాలల్లో మధ్యాహ్న భోజన పథకం పేరు డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంగా మార్చకుండా జగనన్న గోరుముద్ద గానే కొనసాగుతుండటం పలు విమర్శలకు దారి తీస్తోంది. గురికానివారిపల్లి, పెదరాంపల్లి, రంగసపల్లి, తూర్పు నడిమిపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలల్లో ఇప్పటికి గత ప్రభుత్వంలో అమలు చేస్తున్న మెనూతో పాటు పథకం పేరు జగనన్న గోరుముద్ద గానే దర్శనమిస్తున్నాయి. ఎంఈఓ పర్యవేక్షణ లోపం కారణంగానే ఉపాధ్యాయులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని, సమయపాలన పాటించడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికే పలు మారుమూల గ్రామాలలో అధికారుల నిర్లక్ష్యం వల్లనే పలు ప్రభుత్వ పాఠశాలలు మూతపడ్డాయని పలువురు ఆరోపిస్తున్నారు.

రావుడి, నరసంభూదిలో పొలం పిలుస్తోంది

విశాలాంధ్ర-అగళి : మండలంలోని రావుడి, నరసంబుది రైతు సేవ కేంద్ర పరిధిలో మండల వ్యవసాయ శాఖ అధికారి హెచ్ శేఖర్ నాయక్ ఆధ్వర్యంలో బుధవారం పొలం పిలుస్తోంది కార్యక్రమం నిర్వహించారు. రబీలో సాగుచేసిన పంటలను ఈ పంట నమోదు చేసుకోవాలన్నారు. ఆధునిక యాంత్రీకరణ పథకం లో భాగంగా డ్రోన్ పూర్తి ధర రూ.10 లక్షలు కాగా.. ప్రభుత్వ సబ్సిడీ 8 లక్షలు రైతు వాటా కింద 2లక్షలు చెల్లించిన యెడల సిఎచ్‌సి గ్రూప్‌నకు ఇవ్వనున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వం రాగులను క్వింటాల్‌కు రూ.4290లు చెల్లించి కొనుగోలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయధికారి హెచ్ శేఖర్ నాయక్ రైతు సేవ కేంద్ర అధికారి శివకుమార్, ఎంపీఈఓ ప్రశాంత్, కొమరేపల్లి సర్పంచ్ సుజాత రామన్న, ఎంపీటీసీ నింగమ్మ బసవరాజు పాల్గొన్నారు.

చిరుధాన్యాలు, పండ్ల తోటల పంటలు ఆహుతి

విశాలాంధ్ర-ముదిగుబ్బ : ముదిగుబ్బ గ్రామానికి చెందిన మౌలాలి రైతు తన పొలంలో 3 ఎకరాల్లో సాగుచేసిన హైబ్రిడ్ రకం సాములు పంట చేతికొచ్చే సమయానికి అగ్నికి ఆహుతి అయ్యిందని కన్నీటి పర్యంతమవుతూ తుమ్మల మనోహర్ ఎదుట ఆవేదన వ్యక్తపరిచాడు, ప్రభుత్వం తనను ఆదుకోవాలని కోరాడు. ఘటనా స్థలికి క్లస్టర్ ఇంచార్జ్ వెళ్లి.. మౌలాలి పంటతో పాటు కంది, మామిడి పంటలకు రూ.2 లక్షల మేరకు చుట్టుపక్కల రైతులకు నష్టం వాటిల్లందని తుమ్మల మనోహర్‌తో పేర్కొన్నాడు. నష్టాన్ని అగ్రికల్చర్ డిపార్ట్‌మెంట్, రెవెన్యూ డిపార్ట్మెంట్ వారికి, టీడీపీ ధర్మవరం ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ మంత్రి సత్యకుమార్ దృష్టికి సమస్యను తీసుకెళ్తానని చెప్పాడు.

రైతు భరోసా కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోండి

విశాలాంధ్ర-కొత్తచెరువు : మండల వ్యాప్తంగా కంది పంటను సాగు చేసిన రైతులు తమ పేర్లను రైతు భరోసా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని బుధవారం ప్రకటనలో వ్యవసాయ అధికారి నటరాజు తెలిపారు. పంట సాగు చేసి ఈక్రాప్ బుకింగ్ చేయించుకున్న రైతులు మాత్రమే ఇందుకు అర్హులన్నారు. ఏపీ మార్కెటింగ్ సంస్థ వారు కందులను కొనుగోలు చేస్తారన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటీ..

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని పెనుగొండ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ మంజువాణి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె రోగులకు అందిస్తున్న చికిత్సల గురించి ఆరా తీశారు.అలాగే రికార్డులను పరిశీలించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు.ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సౌందర్య తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

న్యాయం జరగలేదన్న మనస్థాపంతో ఆత్మహత్యాయత్నం ..

విశాలాంధ్ర-పెనుకొండ : మండలంలోని మునుమడుగు గ్రామం నందు గత 15 రోజుల క్రితం ఒక ప్రేమ జంటకు సహకరించింది అనే నేపంతో వెంకటలక్ష్మి అనే మహిళకు జుట్టు కత్తిరించి ఆమెను అవమానకర రీతిలో దుర్భాష లాడినందున ఆమె కియా పోలీస్‌స్టేషన్లో తనకు జరిగిన అన్యాయాన్ని ఫిర్యాదు రూపంలో అందించగా పోలీసులు కేసు నమోదు చేశారని.. తనకు న్యాయం జరగలేదని బుధవారం ఇంట్లో గోద్రెజ్ హెయిర్ డైను నీటిలో కలుపుకొని తాగింది. వెంటనే బంధువులు కనుక్కొని పెనుకొండ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అక్కడి వైద్యుల పరీక్షించి మెరుగైన వైద్యం కోసం అనంతపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

హిందూ సోదరులు నన్ను క్షమించాలి..



విశాలాంధ్ర-పెనుకొండ: పెనుకొండ నగర పంచాయతీ పరిధిలో గత శనివారం తెలుగుదేశం పార్టీ నాయకుడు నదీముల్లా అలియాస్ దాదు ఆటోను రోడ్డుకు అడ్డంగా నిలిపాడని డ్రైవర్ శ్రీనివాసులు (శివమాల ధరించిన వ్యక్తి) పరస్పరం దూషించుకుని వాదలాడుకున్నారు. అయితే దాదు శివ మాల ధరించిన వ్యక్తి శ్రీనివాసులను కొట్టి కాలితో తన్నడంతో హిందూ సోదరులు ఆర్ఎస్ఎస్ వాదులు హిందూ భావజాలం గల వ్యక్తులు శివ స్వాములను అవమానపరిచారంటూ సాయంత్రం 6 గంటల నుంచి రాత్రి 3 గంటల వరకు నడి రోడ్డుపై బైఠాయించి న్యాయం కావాలని కోరారు, దాదుపై పోలీసులు కేసు నమోదు చేసి రిమాండ్‌కు పంపారు. అయితే వీడియో సందేశం ద్వారా దాదు హిందూ సోదరులందరికీ క్షమాపణ తెలిపారు. మీ తమ్మునిగా నన్ను మన్నించాలని, హిందూ ముస్లింస్ అందరూ అన్నదమ్ముల మాదిరి కలిసిమెలిసి ఉందామని పేర్కొన్నారు

రేషన్ బియ్యం పక్కదారి పడితే చర్యలు

విశాలాంధ్ర-నంబులపూలకుంట : ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రతి నెలా పేద ప్రజలకు ప్రభుత్వం అందించే రేషన్ బియ్యం పక్కదారి పడితే కఠిన చర్యలు ఉంటాయని తహసీల్దార్ దేవేంద్రనాయక్, సివిల్ సప్లయిస్ డీటీ వాణిబాయి పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం సమావేశ మందిరంలో మండలంలోని రేషన్ డీలర్లతో సమావేశం నిర్వహించారు. పేద ప్రజలకు అందాల్సిన బియ్యం,కంది బేడలు తదితర సరుకులు బ్లాక్ మార్కెట్‌కు తరలిస్తే డీలర్ లైసెన్స్ రద్దు చేస్తామని హెచ్చరించారు. డీలర్ల సంఘం అధ్యక్షుడు లక్ష్మి నారాయణ రెడ్డిపాల్గొన్నారు

రెన్యుబుల్ ఎనర్జీపై ఉచిత శిక్షణ

విశాలాంధ్ర-ధర్మవరం: కేంద్ర ప్రభుత్వ పథకం పియంకెవివై 4.0, స్కిల్ ఇండియా వారి సహకారంతో స్థానిక రేగాటిపల్లె రోడ్డు నందు గల శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో సోలార్ పీవీ సెల్ తయారీ టెక్నీషియన్పై అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో 3 నెలల పాటు ఉచిత శిక్షణ ఉంటుందని కళాశాల ప్రిన్సిపాల్ కరణం హర్ష వర్ధన్ తెలిపారు. అనంతరం మాట్లాడుతూ ఈ శిక్షణను ఇంటర్ చదివి 16 నుండి 24 సంవత్సరాల మధ్య వయస్సు గల వారు అర్హులని,శిక్షణ అనంతరం ప్రభుత్వ ప్రైవేట్ సోలార్ ఎనర్జీ సంస్థలలో ఉద్యోగాలకు అర్హులు అవుతారని నియోజకవర్గ పరిధిలోని విద్యార్థులు, నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. 6305636255, 9052984089 నెంబర్లను సంప్రదించవచ్చు అని తెలిపారు.

ప్లాస్టిక్ వాడకంపై దాడులు

రూ.10 వేల జరిమానా విధించిన మున్సిపల్ కమిషనర్ ప్రమోద్ కుమార్

విశాలాంధ్ర-ధర్మవరం : పట్టణంలోని ఎన్టీఆర్ సర్కిల్ గాంధీనగర్ అంజుమాన్ సర్కిల్‌లో గల దుకాణాలపై మున్సిపల్ కమిషనర్ ప్రమోద్‌కుమార్ ఆధ్వర్యంలో బుధవారం ప్లాస్టిక్ వాడకము, విక్రయాలపై ఆకస్మిక దాడులను నిర్వహించారు. దుకాణాల్లో ప్లాస్టిక్ నిల్వను తనిఖీలు చేశారు. నిషేధిత ప్లాసిక్ బ్యాగులను విక్రయిస్తే ఊరుకునేది లేదన్నారు. దుకాణదారులకు మున్సిపల్ కమిషనర్ హెచ్చరికలు జారీ చేశారు. అనంతరం 70 కేజీల ప్లాస్టిక్కు స్వాధీనం చేసుకొని, వివిధ దుకాణదారులకు రూ.10 వేలు జరిమానా విధించారు. మున్ముందు ప్లాస్టిక్‌ను విక్రయించిన జరిమానా తో పాటు కేసులు నమోదు చేస్తామని దుకాణా దారులను వారు హెచ్చరించారు. నిరంతర ప్రక్రియగా ప్లాస్టిక్ క్రయ విక్రయాలపై నిఘా ఉంచుతామని తెలిపారు. ఈ కార్యక్రమంలో శానిటరీ ఇన్‌స్పెక్టర్ శామ్సన్, కేశవ, మేస్త్రీ నరసింహులు, పట్టణ సచివాలయ శానిటరీ కార్యదర్శులు పాల్గొన్నారు.

విశాలాంధ్ర అనంతపురం/సత్యసాయి
www.visalaandra.com
కర్నూలు, గురువారం 30, జనవరి 2025

నేడు అగళిలో వైసీపీ సమావేశం

హాజరుకానున్న నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప

విశాలాంధ్ర-అగళి : స్థానిక శంకరేశ్వర దేవాలయంలో గురువారం ఉదయం 11:30 గంటలకు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేసినట్లు మండల పార్టీ కన్వీనర్ స్టూడియో శ్రీనివాస్ తెలిపారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా నియోజకవర్గ సమన్వయకర్త ఈరలక్కప్ప హాజరు అవుతున్నారు.. కావున మండలంలోని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు ఎంపీపీ, వైస్ ఎంపీపీలు, జేసీ ఎస్ ఇంచార్జులు, ఎంపీటీసీలు సర్పంచులు పంచాయతీల ఉప సర్పంచ్లు, వార్డ్ మెంబర్లు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగం అధ్యక్షులు మాజీ కార్పొరేషన్ డైరెక్టర్లు మాజీ డీలర్లు మాజీ ఫీల్డ్ అసిస్టెంట్లు కార్యకర్తలు నాయకులు హాజరై కార్యక్రమం ను విజయవంతం చేయాలని కోరారు.

ప్రజా నమ్మకద్రోహి సీఎం చంద్రబాబు..

- సూపర్ సిక్స్ పథకాలు ఇవ్వలేమంటూ చేతులెత్తేసిన మోసగాడు
- వైసీపీ జిల్లా అధ్యక్షురాలు ఉషశ్రీ
- వెంకటగిరి పాలెంలో పర్యటన

విశాలాంధ్ర-పెనుకొండ: మండల పరిధిలోని వెంకటగిరి పాలెంలో బుధవారం సత్యసాయి జిల్లా వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు పెనుకొండ నియోజకవర్గం వైసీపీ బాధ్యురాలు ఉషశ్రీ పర్యటించి ప్రజలతో మమేకమై ప్రజల కష్టసుఖాలను తెలుసుకొని గ్రామంలో పర్యటించారు ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఆమె మాట్లాడుతూ ఎన్నికలలో సూపర్ సిక్స్ హామీలు ఇస్తానంటూ నేడు సూపర్ సిక్స్ హామీలు ఇవ్వలేమంటూ ప్రజలు నట్టేట ముంచిన ఏకైక సీఎం చంద్రబాబు నాయుడు అని కూటమి ప్రభుత్వము రాష్ట్ర ప్రజలను ఎన్నికలలో అలివి గాని హామీలు ఇచ్చి ప్రజలను నట్టేట ముంచారని గెలిచే వరకు అనేక హామీలు గుప్పించి ఇప్పుడు గెలిచాక సూపర్ సిక్స్ హామీల అమలు చేయడం కుదరదని చెప్పడం చంద్రబాబు నాయుడు గారి అబద్ధపు మాటలకు నిదర్శనమని అన్నారు ఓట్ల కోసం బహిరంగ సభలలో సూపర్ సిక్స్ అమలు చేస్తామన్న చంద్రబాబు నాయుడు ఇప్పుడు కుదరదు అని చెప్పడం ఏమిటని ప్రశ్నించారు. ప్రజలందరూ ప్రతి ఒక్కటి గమనిస్తున్నారని రానున్న రోజుల్లో కూటమి ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెప్పి మాట తప్పిన మడమతిప్పని మాజీ సీఎం జగనే మరల ముఖ్యమంత్రి అవుతారని ఆమె జోస్యం చెప్పారు, రాష్ట్ర వాల్మీకి మాజీ కార్పొరేషన్ చైర్మన్ వాల్మీకి సంఘం అధ్యక్షులు పొగాకు రామచంద్ర, మండల కన్వీనర్ సుధాకర్ రెడ్డి, నరేందర్ రెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ నందిని జయశంకర్ రెడ్డి, నాగులూరు బాబు, సూర్య ప్రకాష్ రెడ్డి, గౌతమి శ్రీకాంత్ రెడ్డి, ఆడదాకులపల్లి సర్పంచ్ వెంకటరామిరెడ్డి, మవుటూరు సర్పంచ్ నాగరాజు,శివయ్య, సద్దాం,తయుబ్, ఆంజనేయులు,కొండల రాయుడు, చంద్రారెడ్డి, హనుమంత రెడ్డి, తదితర వైఎస్ఆర్సిపి నాయకులు పాల్గొన్నారు.

మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలి

వజ్రకరూర్ సర్పంచ్ మోనాలిసా

సమావేశంలో మాట్లాడుతున్న సర్పంచ్ మోనాలిసా

విశాలాంధ్ర-ఉరవకొండ : మహిళలు చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని వజ్రకరూర్ సర్పంచ్ మోనాలిసా పేర్కొన్నారు. బుధవారం వజ్రకరూరు మండల కేంద్రంలోని శ్రీ జనార్ధన వెంకటేశ్వర స్వామి కళ్యాణ మండపంలో మహిళా చట్టాలపై జాతీయ మహిళా కమిషన్ , జాతీయ న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి సర్పంచ్ మోనాలిసా, రిసోర్స్ పర్సన్ అడ్వకేట్ లీలావతి, సిడిపిఓ శ్రీదేవి కుమారి జహీరాభి హాజరయ్యారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ మహిళలకు ఉన్న చట్టాలను ప్రతి ఒక్కరు కూడా తెలుసుకోవాలన్నారు. నేటి మహిళలు విద్య,ఆర్థికంగా, సామాజికంగా, రాజకీయంగా అభివృద్ధిని సాధించాలంటే ప్రతి ఒక్కరు కాలానుగుణంగా పరిస్థితులు అంచనా వేసుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు. మహిళలు అభివృద్ధి చెందినట్లయితే ఆ కుటుంబం అన్ని రంగాలలో అభివృద్ధిని సాధించినట్లేనన్నారు . ప్రభుత్వం నుండి మహిళాభివృద్ధికి, సాధికారతకు ఏఏ అవకాశాలు ఉన్నాయని వాటిపైన కూలంకుశంగా వివరించారు. ఈ కార్యక్రమంలో వెలుగు, ఐసిడిఎస్ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రైతు భరోసా కేంద్రాల్లో పేర్లు నమోదు చేసుకోండి

విశాలాంధ్ర-కొత్తచెరువు : మండల వ్యాప్తంగా కంది పంటను సాగు చేసిన రైతులు తమ పేర్లను రైతు భరోసా కేంద్రాల్లో రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని బుధవారం ప్రకటనలో వ్యవసాయ అధికారి నటరాజు తెలిపారు. పంట సాగు చేసి ఈక్రాప్ బుకింగ్ చేయించుకున్న రైతులు మాత్రమే ఇందుకు అర్హులన్నారు. ఏపీ మార్కెటింగ్ సంస్థ వారు కందులను కొనుగోలు చేస్తారన్నారు.

ఎర్రితాత ఆలయ సన్నిధికి 40 మంది శివస్వాములు పాదయాత్ర

విశాలాంధ్ర-కణేకల్లు: మండల పరిధిలోని బ్రహ్మసముద్రం గ్రామం నుండి శివ భక్తులు 40 మంది స్వాములు శ్రీ చేళగురికి ఎర్రితాత స్వామి సన్నిధానానికి పాదయాత్రగా బయలుదేరారు. ఈ కార్యక్రమంలో గురుస్వామి. గోవింద స్వామి. వెంకటేష్ స్వామి. తుంబిగనూరు విజయ స్వామి, సంతోష్ , మన్నూరు స్వామి, ఎర్రగుంట రమేష్ స్వామి. బెనేకల్ గౌసిద్దస్వామి పెద్దన్న స్వామి, లాలు స్వామి. కనేకల్ వాసుస్వామి. ఊడేగోళం సురేంద్రస్వామి, బొజ్జస్వామి అందరూ కలిసి పాదయాత్ర నిర్వహించారు.

నేడు స్ప్రింక్లర్లు పంపిణీ చేయనున్న ఆర్థిక శాఖ మంత్రి కేశవ్

విశాలాంధ్ర-ఉరవకొండ : మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో గురువారం ఉదయం 10 గంటలకు రైతులకు డ్రిప్ స్ప్రింక్లర్లు పంపిణీ చేసే కార్యక్రమానికి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి పయ్యావుల కేశవ్ పాల్గొనున్నట్లు అధికారులు తెలిపారు. అనంతరం రాగులుపాడు లిఫ్ట్ ఇరిగేషన్ నుంచి హంద్రీనీవా కాలువ వెడల్పు పనులుపరిశీలిస్తారని తెలిపారు.

ఫొటో, వీడియోగ్రాఫర్లను ఆదుకోండి

విశాలాంధ్ర-నార్పల: అనంతపురం లలిత కళ పరిషత్‌లో డాగురె ఫోటో అండ్ వీడియో అసోసియేషన్ ఆధ్వర్యంలో అధ్యక్షుని ఎన్నిక కొరకు నార్పల మండల ఫోటో, వీడియో అనుబంధ సంస్థల సభ్యులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వృత్తిపరమైన సమస్యలపై పోరాడేందుకే మంచి అధ్యక్షున్ని ఎన్నుకోవాలని దృఢ సంకల్పంతో ఓటు వేశామన్నారు. దశాబ్దాలుగా ఫోటోవృత్తి పై ఆధారపడి జీవనం సాగించే వారు డిజిటలైజేషన్ కావడం వల్ల దుర్భర పరిస్థితిని ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం ఫోటో, అనుబంధ సంస్థల వారికి సబ్సిడీ రుణాలు అందించి టాక్స్ తగ్గించి ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సీనియర్ ఫోటోగ్రాఫర్ సూర్యనారాయణ, రామిరెడ్డి, బాబయ్య రామకృష్ణ, విజయ్, భాస్కర్, గణేష్, మహేష్ శివారెడ్డి, ఆది, లోకేష్, సాయి, రాజు, రాజశేఖర్ నరసింహారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఈ పంట నమోదు పక్కాగా చేపట్టండి

విశాలాంధ్ర-ఉరవకొండ : ఈ పంట నమోదు పై రైతు సేవా కేంద్రం సిబ్బందితో బుధవారం ఉరవకొండ మండల వ్యవసాయ అధికారి శుభకర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండల పరిధిలోని వివిధ గ్రామాల రైతులు సాగుచేసిన ప్రతి పంట వివరాలను ఈ పంట కార్యక్రమంలో నమోదు చేసి ఈ కేవైసీ త్వరగా పూర్తి చేయాలని సూచించారు. శెనగ, కంది పంటలలో పంట కోత ప్రయోగాలు నిర్వహించి ఫారం 1, ఫారం 2 కాపీలు నిర్దిష్ట సమయంలో కార్యాలయం నందు సమర్పించాలని తెలిపారు. అలాగే పీఎం కిసాన్ పథకంలో కొత్తగా నమోదు చేసుకున్న రైతుల పూర్తి వివరాలు అందజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఈవో భరత్, వివిధ గ్రామాల రైతు సేవ కేంద్ర సిబ్బంది పాల్గొన్నారు.

కొలతల్లో అవకతవకలకు పాల్పడితే ఊరుకోం

విశాలాంధ్ర-డి.హీరేహాళ్: మండలం తూనికల కొలతల అధికారి వై శంకర్. డి. హీరేహాళ్ రైతులను, వినియోగదారులను తూకంలో మోసం చేస్తే లీగల్ మెట్రాలజీ చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు గుంతకల్ డివిజనల్ కొలతల అధికారి ఇన్స్పెక్టర్ శంకర్ పేర్కొన్నారు. హీరేహాళ్ మండల కేంద్రంలోని పలు బేకరీలను తనిఖీ చేసి, పలు బేకరీలపై హాసన్ బేకరీ పై లీగల్ మెట్రాలజీ చట్టం 2009 30 సెక్షన్ ప్రకారం 5000 జరిమానా విధించినట్లు ఆయన తెలిపారు. ఇక పై వినియోగదారులను రైతులను మోసం చేస్తే లీగల్ మెట్రోలజీ ప్రకారం చర్యలు తీసుకుంటున్నట్లు స్పష్టం చేశారు.

ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోండి..

విశాలాంధ్ర-రాప్తాడు: పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే ఉచిత పశు వైద్య శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని అనంతపురం జిల్లా పశు వైద్య శాఖ ఉప సంచాలకులు డాక్టర్ రమేష్ రెడ్డి తెలిపారు. మండలంలోని పుల్లలరేవు గ్రామంలో పశుసంవర్ధక శాఖ వారు బుధవారం పశు ఆరోగ్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన పశువైద్య శిబిరాల ద్వారా పశువులకు గ్రామాలలోనే వైద్యం అందుతున్నందువల్ల రైతులకు మేలు చేకూరుతుందన్నారు. పశువైద్య శిబిరంలో ఆరు కృత్రిమ గర్భధారణ సూదులు, 18 గర్భ సమస్యలు ఉన్న కేసులు, 56 పెద్ద పశువులకు, 700 గొర్రెలు మేకలకు బద్దపురుగులు, ఏలుక పాముల నివారణ మందులు, 16 దూడలకు నులిపురుగుల మందు తాపించారు. 72 పశువులకు బాహ్యపరాన్న జీవులైన పిడుదులు, పేల నివారణ స్ప్రే చేశారు. అనంతరం గ్రామంలోని గోకులం ఆవుల షెడ్ల నిర్మాణాన్ని పరిశీలించి పశువుల యాజమాన్యం గురించి సలహాలు, సూచనలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఏడీ డాక్టర్ ఆర్.ప్రకాష్, డాక్టర్ యు. సోమేశ్వరి, గోపాలమిత్ర ఓబులేసు, ఏహెచ్ఏలు తిమ్మారెడ్డి, సురేష్, రాజశేఖర్, గ్రామ రైతులు పాల్గొన్నారు.

జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు నాగమల్లి ఓబులేసుకు సన్మానం

విశాలాంధ్ర-ఉరవకొండ : గణతంత్ర దినోత్సవం వేడుకల సందర్భంగా జిల్లా కలెక్టర్ చేత అనంత అవార్డు స్వీకరించిన జై కిసాన్ ఫౌండేషన్ వ్యవస్థాపకులు శ్రీ నాగమల్లి ఓబులేసు ను బుధవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఘనంగా సన్మానించారు, ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ మమత మాట్లాడుతూ నాగమల్లి ఓబులేసు చేస్తున్న సామాజిక సేవలు అభినందనీయమన్నారు.రైతులకు సంబంధించిన అనేక విషయాలు తెలుసుకుని వారికి సహాయం చేస్తున్న వ్యక్తి అని కొనియాడారు. భవిష్యత్తు లో మరెన్నో రాష్ట్ర, జాతీయ అవార్డులు ఓబులేసు అందుకోవాలని ఆకాంక్షించారు. సీనియర్ అధ్యాపకులు. ప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ నాగమల్లి ఓబులేసు కి అవార్డు రావడం ఉరవకొండ ప్రాంతానికి వచ్చినట్లు ఉందని అన్నారు. తమ కళాశాలకు చెందిన పూర్వ వృత్తి విద్యార్థి కావడం. సంతోషంగా ఉందన్నారు. దేవుడు ఆయురారోగ్యాలు ఇచ్చి ఇంకా అనేక సేవ కార్యక్రమాలు చేపట్టాలని.. ఆకాంక్షించారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ ఖాదర్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం రైతు దినోత్సవం ఘనంగా నిర్వహించి రైతులను ఓబులేసు సన్మానించడం అభినందనీయం అన్నారు. అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

అనుమానాస్పద వ్యక్తుల పట్ల సమాచారమివ్వండి

విశాలాంధ్ర-ఓడిసి రూరల్: ఎవరైనా కొత్త వ్యక్తులు అనుమానాస్పదంగా తిరుగుతుంటే వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని ఎస్సై మల్లికార్జున రెడ్డి తెలియజేశారు, బుధవారం సుందరయ్య కాలనీలోని ప్రజలతో గ్రామసభను ఏర్పాటు చేశారు, ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో ఎక్కువగా జరుగుతున్న దొంగతనాలు,చైన్ స్నాచింగ్ మరియు అటెన్షన్ డైవర్షన్ వంటి వాటిపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అవగాహన కల్పించారు, ఊరి బయట ఉండే ఇళ్లలోను,షాపులలో ను సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని సూచించారు,

ప్రజా సమస్యల పరిష్కారానికి అధికారులు చొరవ చూపాలి..

ఉరవకొండ ఎంపీపీ నరసింహులు

విశాలాంధ్ర-ఉరవకొండ: మండలంలో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు అధికారుల దృష్టికి ఏ సమస్యలు తీసుకొచ్చిన వాటిని తక్షణమే పరిష్కరించాలని ఉరవకొండ ఎంపీపీ వెలుగొండ నరసింహులు తెలిపారు. బుధవారం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ నరసింహులు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో రవి ప్రసాద్, తాసిల్దార్ మహబూబ్ బాషా పాల్గొన్నారు. సమావేశాన్ని ఉద్దేశించి నరసింహులు మాట్లాడుతూ మండలంలో తాగునీటి సమస్య తీవ్రంగా ఉందని సమస్య పరిష్కారానికి సంబంధిత అధికారులు చొరవ చూపాలన్నారు రైతులు పండించిన కంది పంటను ప్రభుత్వం కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. ఈ సమావేశంలో సర్పంచులు, ఎంపీటీసీ సభ్యులు ఉరవకొండ పట్టణంతో పాటు గ్రామాల్లో నెలకొన్న వివిధ సమస్యలను సమావేశం దృష్టికి తీసుకువచ్చారు. ప్రజా ప్రతినిధులు తీసుకొచ్చిన సమస్యలన్నింటినీ పరిష్కరించేందుకు కృషి చేస్తామని ఎంపీడీవో రవిప్రసాద్ తెలిపారు. ఈ సమావేశంలో అన్ని ప్రభుత్వ శాఖ అధికారులతో పాటు సర్పంచులు ఎంపీటీసీ, సభ్యులు పాల్గొన్నారు.

బాల్య వివాహాల నిర్మూలనపై ర్యాలీ

విశాలాంధ్ర-ఉరవకొండ : ఉరవకొండ మండలం వ్యాసాపురం గ్రామంలో బుధవారం రాకెట్ల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం హెల్త్ ఎడ్యుటర్ షఫీ, సిహెచ్ఓ నాగరంగయ్య బాల్య వివాహాలు నిర్మూలన, పిసిపి ఎన్‌డిటి చట్టం గురించి ప్రజలకు అవగాహన కల్పించేందుకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ బాల్య వివాహాల వలన అనేక అనర్థాలకు కలుగుతాయని ముఖ్యంగా పిల్లల చదువులు పాడవుతాయని భవిష్యత్తు అంధకారంగా మారుతుందని, టీనేజ్ గర్భధారణ జరిగి అనారోగ్యం పాలు కావడం జరుగుతుందని అంతేకాకుండా పుట్టబోయే పిల్లలపై ప్రభావం చూపుతుందని, చనిపోయిన పిల్లలు పుట్టడడం తక్కువ బరువుతో పుట్టడడం అనారోగ్యం పాలు కావడం వంటి సమస్యలు ఎదుర్కొంటురాని తెలియజేశారు. బాల్య వివాహాలు జరగకుండా ఆడపిల్లలు 1098 లాంటి హెల్ప్ లైన్ నెంబర్ సహాయం తీసుకోవాలని, బాల్య వివాహాలు చేసే తల్లిదండ్రులు చట్టం ప్రకారం శిక్ష తప్పదన్నారు. గర్భస్థ లింగ నిర్ధారణ నిరోధక చట్టం గురించి కూడా అవగాహన కల్పించారు. లింగ నిర్ధారణ పరీక్షలు నిర్వహించి భృణ హత్యలకు పాల్పడితే కూడా జరిమానా, శిక్షలు ఉన్నాయాని వివరించారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రామాంజనేయులు వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

మాణిక్యం ఇస్సాకు అభినందనలు

విశాలాంధ్ర-కొత్తచెరువు: బుక్కపట్నం బాలుర ఉన్నత పాఠశాలలో తెలుగు ఉపాధ్యాయుడిగా పనిచేస్తున్న. మాణిక్యం ఇస్సాకు, ఆయన కవితలను అనంతపురం ఆకాశవాణి కేంద్రంలో వినిపించినందున ఆయనకు. పాఠశాల హెచ్ఎం జగదీశ్వర్, ఉపాధ్యాయులు అభినందనలు ఆయనకు తెలిపారు. ఆరు కవితలను ఆయన వినిపించారని ఫిబ్రవరి మూడవ తేదీ ఆకాశవాణి అనంతపురం కేంద్రం నుండి వీటిని ఆరోజు ఉదయం 7 గంటల 40 నిమిషాలకు ప్రసారమవుతుందన్నారు.

ప్రభుత్వ ఆసుపత్రిని ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటీ..

విశాలాంధ్ర-గుడిబండ: మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రిని పెనుగొండ డిప్యూటీ డిఎం అండ్ హెచ్ ఓ మంజువాణి ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె రోగులకు అందిస్తున్న చికిత్సల గురించి ఆరా తీశారు. అలాగే రికార్డులను పరిశీలించి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని వైద్య సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో మెడికల్ ఆఫీసర్ సౌందర్య తదితర వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

ముదిగుబ్బలో పశువైద్య శిబిరం

హాజరైన క్లస్టర్ ఇంచార్జ్ తుమ్మల మనోహర్

విశాలాంధ్ర-ముదిగుబ్బ: పశు ఆరోగ్య శిబిరాలు భాగంగా బుధవారం ముదిగుబ్బ పట్టణంలోని నాలుగో సచివాలయం పరిధి గల పాత ఊరు లో వీఎల్‌వో సుజాత ఆధ్వర్యంలో పశు ఆరోగ్య శిబిరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల క్లస్టర్‌ఇంచార్జ్ తుమ్మల మనోహర్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వం పశువుల కోసం అమలు చేస్తున్న పశువుల భీమా, ముదిగుబ్బ మండలంను కరువు మండలాన్ని గా ప్రకటించడం వలన ప్రభుత్వం అందించే ఉచితంగా పశు గ్రాసము, మీని గోకులం షెడ్లను, ఇతర సబ్సిడీ విత్తనాలు, సబ్సిడీ వ్యవసాయ పరికరాలును ఎరువులు క్రిమిసంహారక మందులను రైతులందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం నాయకులు గోనుగుంట్ల రామాంజనేయులు, వేలూరు జయ, నంద ,అశోక్ మరియు పశువైద్యశాల సిబ్బంది చెన్నకృష్ణ, వెంకట, హరికుమార్, మానస, భారతి, చిన్న, సతీష, షాహిన,పాల్గొన్నారు.

5,6న జాతీయ స్థాయి గిరిజన సాంస్కృతిక మహోత్సవాన్ని జయప్రదం చేయండి

- ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ (టీఎస్ఎఫ్)

విశాలాంధ్ర- ముదిగుబ్బ: ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ (టీఎస్ఎఫ్) ఆధ్వర్యంలో జాతీయ స్థాయి గిరిజన సాంస్కృతిక మహోత్సవాల గోడపత్రికను బుధవారం ముదిగుబ్బ మండలం తెలుగుదేశం పార్టీ క్లస్టర్ ఇంచార్జ్ మనోహర్, ఎమ్మార్వో ఆఫీసులో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ట్రైబల్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా నాయకులు మాట్లాడుతూ ఫిబ్రవరి 5 ,6 తేదీల్లో జాతీయస్థాయి గిరిజన సంస్కృతి ఉత్సవాలు ఆదికవి నన్నే విశ్వ విద్యాలయం రాజ మహేంద్రవరంలో నిర్వహించనున్నట్లు వెల్లడించారు. భారతీయ సంస్కృతిలో గిరిజన సంస్కృతి, సంప్రదాయాలు ఒక భాగంగా ఉన్నాయని వాటిని పరిరక్షించే బాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తీసుకోవాలని అన్నారు. గిరిజన చరిత్ర, సంస్కృతి, సంప్రదాయాలను కాపాడుకునేం దుకు జాతీయ స్థాయిలో గిరిజన సాంస్కృతిక మహోత్సవం ను నాలుగు రాష్ట్రాల నుంచి గిరిజన కళాకారులు ఆదివాసులు తెలంగాణ కర్ణాటక చత్తీస్గడ్ ఒరిస్సా రాష్ట్రాల నుంచి వివిధ కళాకారులు ఆదివాసి జయప్రదం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టీఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు రాజశేఖర్ నాయక్, జాయింట్ సెక్రటరీ రఘునాథ్ నాయక్, ఉపాధ్యక్షులు మల్లేష్ నాయక్, రాష్ట్ర మహిళా విభాగం, నాయకురాలు హేమలత భాయ్, మండల అధ్యక్షుడు కుళ్లాయప్ప నాయక్ పాల్గొన్నారు.

పంపనూరు మాఘ మాస ఉత్సవాలకు ఎమ్మెల్యేను ఆహ్వానించిన ఈవో

విశాలాంధ్ర-ఆత్మకూరు : మండలంలోని పంపనూరు సుబ్రహ్మణ్యేశ్వర స్వామి దేవాలయంలో ఫిబ్రవరి 3వ తేదీ, సోమవారం నుంచి ఫిబ్రవరి 26వ తేదీ బుధవారం వరకు మాఘమాస ఉత్సవాలు జరగనున్నాయి. ఈ ఉత్సవాలకు రావాల్సిందిగా ఆలయ ఈవో బాబు అర్చకుడు సీతారామ శర్మ తదితరులు రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీతకు ఆహ్వాన పత్రిక అందించారు. దేవస్థాన కమిటీ వారి ఆధ్వర్యంలో మహా శివరాత్రి ఉత్సవాలు వైభవంగా నిర్వహించనున్నారు.

పిల్లలకు బర్త్ సర్టిఫికెట్, ఆధార్ కార్డు తప్పనిసరి..

విశాలాంధ్ర-నార్పల: అంగన్వాడీలలో చేరే పిల్లలకు తప్పనిసరిగా బర్త్ సర్టిఫికెట్, ఆధార్ తీసుకునేలా చర్యలు చేపట్టాలని ఐసిడిఎస్ నార్పల ప్రాజెక్టు సిడిపిఓ ఎం.భారతి సిబ్బందిని ఆదేశించారు. బొందలవాడలో సెక్టర్ మీటింగ్ సమావేశంలో సిడిపిఓ మాట్లాడుతూ 0-5 వయస్సులోపు పిల్లలకు బరువు ఎత్తు తప్పనిసరిగా తీయాలన్నారు. ఆరోగ్య పరీక్షలు నిర్వహించి జాబితా తయారు చేయాలన్నారు. పిల్లలకు ఆధార్‌కార్డు ఉండి తీరాలని తల్లిదండ్రులకు అవగహన కల్పించాలన్నారు.